

19 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,29 నవంబర్ 2025

8 పేజీలు


### 1న జరిగే సిఎం పర్యటనకు
# పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి,ఎమ్మెల్యే పత్సమట్ల, జిల్లా ఎస్పీ శివ కిషోర్‌తో పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి





**ఉంగుటూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లుచేయాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.ఉంగుటూరు మండలంలో శుక్రవారం సాయంత్రం డిసెంబర్ 1వ తేదీన జరిగే ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను శుక్రవారం ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లతో కలిసి జిల్లా కలెక్టరు పరిశీలించారు.అనంతరం అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి డిసెంబరు 1వ తేదీ సోమవారం ఉంగుటూరు మండలంలో యన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ, బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుతారని,దీనితోపాటు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం ఉందని అన్నారు.గ్రామంలో పెన్షన్లు పంపిణీ,ఇతర కార్యక్రమాలకు అనువైన ప్రాంతాలను గుర్తించి, లబ్ధిదారులు గృహాలను ముందుగానే పరిశీలించి సిద్ధం చెయ్యాలని అధికారులకు ఆదేశించామని అన్నారు. బహిరంగ సభ,కార్యకర్తలుసమావేశంనకు అనువైన ప్రాంతాలను గుర్తించి సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పర్యటన అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేసి, పర్యటన పూర్తయ్యే వరకు అధికారులకు కేటాయించిన పనులు పూర్తిచేసి, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్‌శివకిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లనుపూర్తిచేస్తున్నామన్నారు. హెలిప్యాడ్, లబ్ధిదారులకు పథకాలు అమలు చేసే ప్రాంతాలలో ముఖ్యమంత్రి స్వయంగా

- తరువాయి 2లో..

### అన్నదాత ప్రగతికి రైతన్నా మీకోసం
# యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

: కలెక్టర్ నాగరాణి,ఎమ్మెల్యే ఆరిమిల్లి





**అత్తిలి,మేజర్‌న్యూస్ :** అత్తిలి మండలం పాలూరు గ్రామంలో స్థానిక శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన రైతన్న మీకోసం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ఈరోజు ఈ గ్రామానికిరావడం ఆఅన్నదాతమీకోసం కార్యక్రమంలో భాగంగా పాలూరు గ్రామానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.చక్కగాచుట్టూ కూడా పంట పొలాలు గడ్డివాములు,వరిబస్తాలు అన్నీ కూడా అందంగా పెట్టుకున్నారన్నారు. గ్రామస్తులు, రైతన్నలు, మహిళా రైతులు అందరూ కూడా ఎంతో ప్రశాంతంగా ప్రొద్దుటే వచ్చిఈమీటింగ్ హాజరయ్యారు, మీ అందరికీ నా ధన్యవాదాలు. అన్నదాతల ప్రగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రైతన్నా మీకోసం యాప్‌ను రూపొందించింది అన్నారు. దీనిని వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రతి రైతు ఇంటికెళ్లి వారి సెల్ ఫోన్‌లో డౌన్లోడ్ చేసి యాప్‌ను ఎలా వినియోగించి సమాచారం తెలుసుకోవచ్చు అవగాహన కల్పిస్తారు అన్నారు.ముఖ్యంగా మీ ఎమ్మెల్యేగా రాధాకృష్ణ ఉండడం చాలా అదృష్టం,ఏ విషయమైనా గాని డెవలప్మెంట్ విషయంలో ఏమున్నాగాని ఫాలోఅప్ చేస్తారు.నిరంతరం ఏవిధంగా డెవలప్ చేయాలి, ఇండస్ట్రియల్‌గా ఎలా అభివృద్ధి చేయాలి, రైతుల్ని, పిల్లల్ని ఇన్ఫ్రాస్ట్రక్చర్ని డెవలప్ చేయాలనేది ఆలోచనలో ఉండడంఅలాంటి నాయకులు దొరకడం మీఅదృష్టం అన్నారు.శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమం ఇంత చక్కటి ప్రాంతంలోపెద్దఎత్తున నిర్వహించుకోవడం చాలా సంతోషంఅన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి 17నెలలుపూర్తిఅయ్యిందని,మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహాయ సహకారాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, సంక్షేమాన్ని అమలు చేస్తూ, ఒక సుపరిపాలనని అందిస్తున్నటువంటి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.జిల్లా వ్యాప్తంగా 40 డ్రోన్‌లు

- తరువాయి 2లో..

# ములపర్రు పంచాయతీ
# నిధుల గోల్‌మాల్

- విచారణ చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశం



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** పెనుగొండ మండలంలోని ములపర్రు పంచాయతీలో నిధులు దుర్వినియోగంపై గతంలో విచారణ చేసి లక్షల రూపాయలు గోల్మాల్ జరిగినట్లు ఆరోపణలుఉన్నాయి.ఈ పంచాయతీపై పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించడంతోశుక్రవారం డిఎల్‌డిఓ.జి.రాణి,బిఎల్‌పి ఓ.ఐ.జ్యోతిర్మయి, ఏపి ఓ.సిహెచ్ బాల హనుమంతరావు, డిప్యూటీ ఎంపీడీవో.సూర్యప్రకాశరావులు గతంలో చేసినపంచాయితీ కార్యదర్శులను

- తరువాయి 2లో..

### పేద ప్రజలకు
### విద్య, వైద్యం దూరం చేస్తున్న
# కూటమి ప్రభుత్వం

- మాజీ సిఎం జగన్‌కు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే పిపిపి విధానం
- మెడికల్ కాలేజీల ప్రవేటీకరణను వ్యతిరేకించ లేకపోయిన మంత్రి 'నిమ్మల'
- శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులు దగ్గర్లో ఉంటే విద్య, వైద్యం అన్ని వర్గాలకు లభిస్తుందని మాజీ సీఎం జగన్ రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణం ప్రారంభించారని మాజీ మంత్రి,శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పాలకొల్లులోని మినీ అడబాలలో జరిగినజిల్లావైసీపీ సమన్వయ కమిటీ సమావేశంలోఆయనముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ

- తరువాయి 2లో..

# మేధావులను తీర్చిదిద్దిన
# వైయన్ కళాశాల

- కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ,విప్ నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** వై.ఎన్. కాలేజీలో బాలుర కోసం నిర్మించిన నూతన వసతి గృహాలను శుక్రవారం కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖా మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ,నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్‌తో కలిసి ప్రారంభించారు. యూజీసీ, రూస నిధులు రూ.2కోట్లు వ్యయంతో ఈవసతి గృహాలను నిర్మించారు.ఈసందర్భంగా కేంద్రమంత్రిశ్రీనివాసవర్మ, బొమ్మిడి నాయకర్‌లు మాట్లాడుతూ వై.ఎన్.కళాశాలలో విద్యాభ్యాసం చేసిన ఎంతోమంది విద్యార్థులు దేశ

- తరువాయి 2లో..

# పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సత్కారం





**ఏలూరు రూరల్, మేజర్ న్యూస్ :** ఏలూరు మండలంలోని పొణంగి ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ పదోన్నతి పై జడ్.పి.హెచ్.ఎస్ గొల్లగూడెం బదిలీ అయిన యుటిఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఏలూరు స్మార్ట్ సిటీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీషేక్ ముస్తఫా ఆలీ, ఎంపీపీఎస్ పంగిడిగూడెం పీఎస్ హెచ్ఎం బదిలీ అయిన కపిలవాయి పద్మావతిలకు ఘనంగా అభినందన ఆత్మీయ సన్మానం జరిగింది.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుల రాంబాబు అధ్యక్షత వహించగా ఏపీ ఎస్‌టిఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి.జె.ఏ స్టీవెన్,కే దేవి ప్రసాద్,వైయస్సార్ నగర్ ప్రధాన ఉపాధ్యాయిని చిట్టలక్ష్మి, ఉపాధ్యాయులు పీ లక్ష్మి జరీనా కిరణ్ కుమారి పాల్గొన్నారు. జి.జే.ఏ. స్టీవెన్ మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని, తన నైపుణ్యాలను ఎప్పటికప్పుడు సాన పెట్టి తన మేధస్సును ఎప్పటికప్పుడు పదునుపెట్టి తన బోధనను ఎప్పటికప్పుడు మెరుగు పెట్టి ముందుకు సాగేవాడు ఉపాధ్యాయుడు అని పేర్కొన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు శ్యామల, ముకుంద లక్ష్మి, శాంతి శ్రీ,సుబ్బలక్ష్మి సురేఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# చినమల్లంలో వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం







**పెనుగొండ, మేజర్ న్యూస్:,** చినమల్లం గ్రామంలో రాజమండ్రి వ్యవసాయ కళాశాలలో ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులచే జాతీయ సేవా పథకం కింద ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్. జి.రామచంద్ర రావు , డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్,ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ముఖ్య అతిథిగా పాల్గొని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని సభకు వివరిస్తూ వారు విద్యార్థి గా ఉన్నపట్టి అనుభవాలను పంచుకున్నారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. డి.శ్రీనివాస్ చినమల్లం గ్రామాన్ని ఎంచుకోవడానికి గల కారణాలను వివరించి విద్యార్థులకు గ్రామస్థులు అందరూ సహాయసహకారాలు అందించవలసిందిగా కోరారు . ఈ ప్రత్యేక శిబిరంలో భాగంగా నిర్వహించే వారం రోజుల కార్యక్రమాలను డాక్టర్. కె.వసంత భాను,ప్రొఫెసర్ ,ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ తెలిపారు. గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రవ ంలో గ్రామ సర్పంచ్ చిట్టూరి సుబ్రమణ్యం, అభ్యుదయ రైతు నెక్కంటి బుచ్చేశ్వరరావు ,ఎమ్.పి.టి.సి.బొక్కా ఏడుకొండలు ,పి.ఎ.సి.స్. చైర్మన్ గోదవర్తి శ్రీనివాస్, డాక్టర్. టి.శ్రీనివాస్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, సహాయ పంచాలకులు డాక్టర్. ఎన్. మల్లికార్జున రావు,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కె .వి.కె., ఉండి, డాక్టర్ .ఎమ్. వి. స్. కృష్ణాజి విస్తరణ శాస్త్రవేత్త, మండల వ్యవసాయ అధికారి స్పందన పాల్గొన్నారు.

# మనిషి జీవన గమనాన్ని మార్చేది విద్య ఒక్కటే



**భీమడోలు,మేజర్ న్యూస్ :** మనిషి జీవన గమనాన్ని మార్చేది విద్య ఒక్కటే అని, దాతల సహకారంతో విద్యార్థులు ముందుకు సాగాలని భీమడోలు మండల విద్యాశాఖాధికారులు శ్రీనివాసరావు, భాస్కర్ కుమార్ అన్నారు.గ్రామానికి చెందిన కోరుమామ్టారుగా ప్రసిద్ధిగాంచిన రిటైర్డ్ ఉపాధ్యాయులు స్వర్గీయ కఠారి కోరుకొండ నాగేశ్వర నరసింహమూర్తి మాష్టారు స్మారకంగా ఆయన కుమారుడు ఎన్ఆర్ఐ కఠారి పుణ్యమూర్తి కోరుమాష్టారు స్మారక ప్రతిభా పురస్కారం' పేరిట గత కొన్ని సంవత్సరాలు గా అందజేస్తున్న అవార్డుల్లో భాగంగా, ఈ ఏడాది స్థానిక భీమడోలు హైస్కూలులోని టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో విశేష ప్రతిభ చూపి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినిలు పీ స్నేహ గీతిక, వీ సుధాభార్గవి,ఎల్ యశస్విని లకు కోరుమాష్టారి రెండవ కుమారుడు, రిటైర్డ్ టీచర్ కఠారి రామమూర్తి, ఆయన భార్య ఫణిరాజకుమారి, ఎంఈవోలు శ్రీనివాసరావు, భాస్కర్ కుమార్, ఇంచార్జ్ హెచ్ఎం అహ్మద్ చేతుల మీదుగా నగదు బహుమతి, షీల్డులను విద్యార్థినులకు అందజేశారు. సమావేశంలో ఎంఈవోలు మాట్లాడుతూ స్మారక ప్రతిభా పురస్కారాలు పేరిట టెన్త్ లో ప్రతిభావంతుల ను వెలికి తీసేందుకు ఆయన కుమారుడు ఎన్ఆర్ఐ కఠారి పుణ్యమూర్తి చేస్తున్న ప్రయత్నం గొప్పదని, ఇలాంటి దాతల ఆశయసాధనకు విద్యార్థులు కృషిచేసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవ్వాలన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం అహ్మద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు విద్య, వైద్యం దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

మొదటిపేజి తరువాయి

కూటమి ప్రభుత్వం సామాన్యులకు వైద్యం లభించకపోయినా, సామాన్యులకు వైద్య సీట్లు లభింపకపోయిన ఫరవాలేదనే ఉద్దేశంతో పిపిపి పద్ధతిలో వైద్యకళాశాలల నిర్మాణం చేపడుతున్నారని విమర్శించారు.కరోనా సమయంలో పేద ప్రజలను ఆదుకున్నది ప్రభుత్వ వైద్యులే అన్నారు.కరోనా సమయంలో ప్రైవేట్ ఆస్పత్రుల్లో లక్షలు గుంజారని అయినా ప్రాణాలు కాపాడ లేకపోయారని, ఇటువంటి పరిస్థితి ముందు ముందు ఎదురు కాకుండా పేద ప్రజలకు ఆయా సొంత జిల్లాలోనే వైద్యం లభించేలా రాష్ట్రంలో 17 వైద్య కళాశాలల నిర్మాణం జగన్ ప్రారంభించారని తెలిపారు.అయితే జగన్ చేపట్టిన కార్యక్రమాలు పూర్తిచేస్తే ఆయనకు ఎక్కడ మంచి పేరు వస్తుందో అని కళాశాలల నిర్మాణాన్ని అడ్డుగోలుగా చేపడుతున్నారని విమర్శించారు. పేద ప్రజల కోసం ఎపుడు మాట్లాడే మంత్రి నిమ్మల రామానాయుడు కూడా పిపిపి పద్ధతిని వ్యతిరేకించలేదని చెప్పారు. తమ హయాంలో గ్రామాల్లో ఎక్కువ డిస్పెన్సరీలను ప్రారంభించినట్లు మరో మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు చెప్పారు.అంతకు ముందు జిల్లా వైసిపి సమన్వయ కమిటీ సమావేశం మాజీ ప్రభుత్వ విప్ ముదునూరి ప్రసాద్ రాజు సారథ్యంలో జరిగింది.సమావేశంలో మాజీ మంత్రి, చెరుకూరి శ్రీరంగనాథ రాజు,ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్,ఎమ్మెల్సీ వంకా రవీంద్ర, పాలకొల్లు, భీమవరం, ఉండి నియోజకవర్గ ఇంచార్జ్ లు గుడాల గోపి, చినిమిల్లి వెంకట రాయుడు, పి.వి.ఎల్ నరసింహ రాజు,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సీపీ స్టేట్ మహిళా విభాగం ప్రధాన కార్య దర్శి కర్రా జయ సరిత,గుణ్ణం నాగబాబు యడ్ల తాతాజీ కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 1న జరిగే సిఎం పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాటు

మొదటిపేజి తరువాయి

గృహాలకు వెళ్లే ప్రదేశాలను,కాన్వాయ్ మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేసామని అన్నారు. శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ మా నియోజక వర్గంలో తొలి ముఖ్యమంత్రి పర్యటనను ఒక పండుగ వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ప్రజలు డిసెంబరు 1వ తేదీ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నారని, నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పుటకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసే ప్రాంతం ఎంపిక, రూట్ మ్యాప్, రైతన్న మీకోసం కార్యక్రమం, భద్రత చర్యలు, క్యాడర్ సమావేశం వేదిక, పార్కింగ్, ప్రజాల సౌకర్యర్థం చేపట్టవల్సిన అన్ని ఏర్పాట్ల నిమిత్తం గ్రామంలో ప్రాంతాలను స్వయంగా పర్యవేక్షించారు. జిల్లా కలెక్టరు వెంట జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ఏలూరు ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, ఏఎస్పీలు నక్కా పూర్ణ చంద్రరావు, సుస్మిత, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు,జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, డిఎస్పీలు, తహశీల్దారు పూర్ణ చంద్రప్రసాదు, వివిధ శాఖలు జిల్లా, మండల అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత ప్రగతికి రైతన్నా మీకోసం యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మొదటిపేజి తరువాయి

ఇస్తే,ఒకమన నియోజక వర్గంలోనే 11 మంది యువకులకు డ్రోన్లు అందజేయడం జరిగిందని, వాటి ద్వారా మీరందరూ వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు.ఒక్కొక్క డ్రోన్ ఖరీదు 11 లక్షల రూపాయలు అయితే 8 లక్షల రూపాయలు సబ్సిడీతో అందజేయడం జరిగింది అన్నారు. తొలుత, మహాత్మ జ్యోతిబా పూలే వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జిల్లా కలెక్టర్ గోవుకు, ఆవు దూడకు కుంకుమ బొట్లు పెట్టి పూజ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు డ్రోన్ ను ప్రదర్శించి డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, తణుకు ఏఎంసీ చైర్మన్ రఘువర్మ, సొసైటీ ప్రెసిడెంట్ ధనరాజ్, ఎంపీపీ సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ దయామణి, స్థానిక నాయకులు ఎస్.చందు, ఆనాల ఆదినారాయణ, కొండేటి శివ, తహసిల్దార్ దసిక వంశీ, ఎంపీడీవో శామ్యూల్, కూటమి నాయకులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## ములపర్రు పంచాయతీనిధుల గోల్‌మాల్

మొదటిపేజి తరువాయి

విచారించారు. ఈసందర్భంగా గ్రామస్తులు చేసిన ఫిర్యాదులు, పాత రికార్డులు,నిధుల దుర్వి నియోగం జరిగిన అక్రమాలకు సంబంధించిన దస్త్రాలు,బిల్లులు చెల్లింపులు వివరాలను అధికారులు పరిశీలించారు. విచారణ అనంతరం తుది నివేదికనుత్వరలో ఉన్నతఅధికారులకు అందజేస్తామని తెలిపారు.

## మేధావులను తీర్చిదిద్దిన వైయన్ కళాశాల

మొదటిపేజి తరువాయి

విదేశాల్లో స్థిరపడ్డారని,పద్మ విభూషణ్ ,మెగాస్టార్ చిరంజీవి, దాసరి నారాయణరావు, కృష్ణంరాజు హైకోర్టు న్యాయ మూర్తులు సైతంఈవిద్యాసంస్థలోనే విద్య నభ్యసించారన్నారు. అలాంటి ప్రాధాన్యమైన కాలేజీలో దూర ప్రాంతాల నుండి వచ్చి చదువుకునే బాలురకు వసతి సదుపాయాలు కల్పించడం చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు ఈ వసతిని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బరాయుడు,మాజీ ఎమ్మెల్యేలు కొత్తపల్లి జానకిరామ్,బండారు మాధవ నాయుడు, టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, వై ఎన్ కాలేజీ సెక్రటరీ అందే రామ సతీష్,బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీదేవి,మేకల సతీష్, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె వెంకటరమణ, కోటిపల్లి వెంకటేశ్వర రావు, వలవల నాని,మాదంశెట్టి కోటేశ్వరరావు,ఏఎంసి వైస్ చైర్మన్ దేశినీడి గంగాధర్, బందెల రవీంద్ర, గంటా కృష్ణ, వట్టిప్రోలు సతీష్ వై ఎన్ కాలేజీ సిబ్బంది, జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళ తదితరులు పాల్గొన్నారు .

# జంగారెడ్డిగూడెం ప్రజల్లో సుస్థిర స్థానాన్ని పొందిన ఎమ్మెల్యే రోషన్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీని గ్రేడ్ 2 నుండి గ్రేడ్ 1గా మున్సిపాలిటీ ఉన్నతి పొందటానికి ప్రధానంగా కృషి చేసిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కృషి, పట్టుదల,చొరవ జంగారెడ్డిగూడెం పట్టణ ప్రజల్లో సుస్థిర స్థానాన్ని పొందగలిగారని, ఆయన కృషికి పట్టణ ప్రజల తరఫున శుక్రవారం ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కృతజ్ఞతా భినందనలు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ అధ్యక్షతన కూటమి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ్రెడ్డి కిషోర్ మాట్లాడుతూ ఎంపి పుట్టా మహేష్ కుమార్,ఎమ్మెల్యే రోషన్ కుమార్ కృషితోనే జంగారెడ్డిగూడెం గ్రేడ్–1 మున్సిపాలిటీగా ఉన్నతి సాధించడం జరిగిందని అన్నారు. ఇటీవల ఎమ్మెల్యే రోషన్ కుమార్ పట్టణ మాస్టర్ ప్లాన్ ను కూడా ప్రభుత్వం అప్రూవల్ చేసిందన్నారు.సమావేశంలో చింతలపూడి జనసేన పార్టీ ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య,కూటమి నాయకులు నంబూరి రామచంద్రరాజు,కొప్పాక శ్రీనివాసరావు,పరిమి సత్య నారాయణ,బొబ్బర రాజ్‌పాల్‌కుమార్,చిట్టిబోయిన రామ లింగేశ్వరరావు, పెనుమర్తి రామ్ కుమార్, రాజాన సత్యనారాయణ, మహంకాళి రాంబాబు,చిట్రోజు తాతాజీ,ఇనగడప రామాంజ నేయులు,గెడ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## గూడెంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు జస్బీర్ సింగ్ పర్యటన



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం నియోజకవర్గాలలో పర్యటిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు జస్బీర్ సింగ్.స్థానిక సంస్థలు ఎన్నికల రామన్న సమయంలో జిల్లా అధ్యక్షుల ఏర్పాటు, వాటి కమిటీలు పై సమీక్షలు నిర్వహించాలని కార్యకర్తల అభిప్రాయాలు, మనోభావాలు,నాయకుల సేవా కార్యక్రమాలను అధిష్టానానికి తెలియజేస్తామని తెలియజేశారు. రెండు పర్యాయాలుగా జిల్లా ఇన్చార్జిగా పనిచేస్తున్న మార్నీడు బాబ్జి మరోసారి అధ్యక్ష పదవికి నామి నేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాతపాటి హరికుమార్ రాజు, మార్నీడు బాబ్జి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కళాశాల,స్కూల్ బస్సులు తనిఖీ చేసిన మోటారు వాహన అధికారులు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన బస్సులను, పాఠశాలలకు చెందిన బస్సులను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాయక్,భీమవరం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సత్యనారాయణ తనిఖీలు నిర్వహించారు.తాడేపల్లిగూడెం పరిధిలోని బస్సులలో 15 బస్సులలో బస్సులలో పలు లోపాలను గుర్తించి వారి యాజమాన్యం వారికి నోటీసులు జారీ చేసినట్లు నాయక్ తెలియజేశారు.గ్యాస్ సిలిండర్లో సరిగా పనిచేయకపోవడం, ఎమర్జెన్సీ డోర్ సరిగా లేకపోవడం,మెడికల్ కిడ్స్ లేకపోవడం,వంటి పలు పరికరాలు లేని వసలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసినట్లు తెలియజేశారు. 15 బస్సుల మినహా మిగిలిన అన్ని బస్సులలోనూ ఫిట్నెస్ సరిగానే ఉన్నాయని ఈ 15 బస్సులలో ఉన్న లోపాలను సరిదిద్దుకోవాలని ఆయా సంస్థల యజమానులకు తెలియజేశామని సత్యనారాయణ,నాయక్ తెలియజేశారు.

## శ్రీ నూకాలమ్మ దేవస్థానంలో విశేష పూజలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారు శుక్రవారం సందర్భంగా విశేషాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకాలు, తరువాత పూజా కార్యక్రమాలు ప్రధాన అర్చకులు కాళ్ళకూరి శంకర మహేష్ శర్మ, విజయ పవన్ శర్మ నిర్వహించారు.ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) మాట్లాడుతూ ఆలయంలో కోండ్రుకోట సత్యనారాయణమూర్తి, పూర్ణిమ (రాజమండ్రి), కోనేటి హనుమంతరావు,శారదా దేవి (దర్భగూడెం) కుటుంబ సభ్యులు 300 మంది అయ్యప్ప మాలదారులకు,భవానీలకు, భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారని తెలిపారు. పారేపల్లి రామారావు కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధికి రూ.10 ,116 లు,జాగాని సింహాచలం వెంకట, కుమారి కుటుంబ సభ్యులు అమ్మవారి వెండి చీర తయారీకి 10 తులాల వెండిని సమర్పించారు. దాతలను ఆలయ మర్యాదలతో ఆలయ కమిటీ సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిటికెల రాంబాబు,పోలుపర్తి రాము,నౌడు నూకరాజు, గాలి నూకరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరును గోదావరి జిల్లా లేదా ఉత్తర గోదావరిగా నామకరణం చేయాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లాను గోదావరి జిల్లాగా లేదా ఉత్తర గోదావరి జిల్లాగా నామకరణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. జంగారెడ్డిగూడెం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శుక్రవారం ఏలూరు జిల్లా పూర్వపు పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, తెలుగుదేశం, బిజెపి,వైఎస్ఆర్సిపి కాంగ్రెస్,ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు, సామాజికవేత్తలు,కళాకారులు, బిసి,దళిత, ముస్లిం,మైనారిటీ నాయకులు, జర్నలిస్టులు గోదావరి జిల్లా కావాలని కోరుకునే ప్రజాస్వామ్య వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమావేశంకు మాజీ జెడ్పిటిసి ముప్పిడి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్వ్ వ్యవస్థీకరణలో భాగంగా జిల్లాలు, జిల్లా పేరు మార్పులు జరుగుతున్నందున ఏలూరు జిల్లాను గోదావరి జిల్లా లేదా ఉత్తర గోదావరి జిల్లా గా పేరు మార్పు చేయాలని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు మాట్లాడి తీర్మానం చేశారు.ఏలూరు జిల్లాను గోదావరి జిల్లాగా మార్పు చేయడం కోసం ఒక కమిటీ వేయటానికి తీర్మానించారు.

## 30 లీటర్ల డీజిల్ స్వాధీనం : ముగ్గురి అరెస్టు





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం ఏఎస్.పి సుస్మిత రామనాథన్ సూచనల మేరకు సిఐ ఎంవి సుభాష్ పర్యవేక్షణలో ఎస్.ఐ ఎన్.వరప్రసాద్ ఈ నెల 27వ తేదీ అర్ధరాత్రి మండలంలోని రామచర్లగూడెం వద్ద డ్రోన్ సహాయంతో వాహనాల తనిఖీలు చేశారు.జీలుగుమిల్లి నుండి జంగారెడ్డిగూడెం వస్తున్న టాటా ఇండిగో కారులో పయనిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురు నిందితులు రాత్రి సమయాల్లో హైవే రోడ్లపై లారీల్లో ఉన్న డీజిల్‌ను పైపుల ద్వారా దొంగలించి అమ్ముకుంటున్నామని, ఆ సొమ్ముతో జూదాలు ఆడుతున్నామని పోలీసులు ముందు అంగీకరించారు.వీరి వద్ద నుండి 30 లీటర్లు నింపిన ఒక డీజిల్ డబ్బా,7ఖాళీ 30 లీటర్ల డబ్బాలు,కత్తి,ఇండిగో కారు,తదితర వస్తువులను స్వాధీనపరుచుకున్నామని ఎస్. ఐ ప్రసాద్ తెలిపారు. మధువత స్వామి నాయక్,బాలకృష్ణ నాయ క్,ముర్తు శ్రీను నాయక్ పల్నాడు జిల్లాకు చెందిన వీరిని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు.

## మార్చ్ ఫాస్ట్‌లో ద్వితీయ స్థానం సాధించిన జోసఫ్ దంత కళాశాల విద్యార్థులు



**ఏలూరు,మేజర్ న్యూస్:** సెయింట్ జోసఫ్ దంత కళాశాల క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ లో ద్వితీయ స్థానం సాధించారు. డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వారు సహకారంతో రాజమండ్రి జిఎస్ఎల్ మెడికల్ కళాశాల యందు ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు ఈ క్రీడలు జరుగుతాయి ఆంధ్ర రాష్ట్రంలోని 36 మెడికల్ కళాశాలలు,దంత కళాశాలలు క్రీడల్లో పాల్గొంటున్నాయి.వీరిలో సెయింట్ జోసెఫ్ దంత కళాశాలకి రెండవ బహుమతి పొందినది ఈ క్రీడలు డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటి స్పోర్ట్స్ స్పోర్ట్స్ సెక్రెటరీ డాక్టర్ ఈ త్రిమూర్తి సహకారంతో జిఎస్ఎల్ మెడికల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసరావు సారధ్యంలో ఈ క్రీడలు నిర్వహిస్తున్నారు డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ హెల్ సైన్స్ వైస్ ఛాన్సలర్ పి చంద్రశేఖర రావు క్రీడాకారులకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఎల్ మెడికల్ కాలేజీ చైర్మన్ గన్ని భాస్కరరావు,ప్రిన్సిపాల్ ,రాష్ట్రంలోని వివిధ కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ పాల్గొన్నారు. కరస్పాండెంట్,సెక్రెటరీ ఫాదర్ జి.మోజెస్ ప్రిన్సిపాల్ అండ్ స్లీవరాజు క్రీడాకారులని,ఫిజికల్ డైరెక్టర్ ఎన్.నల్లయ్యను అభినందించారు.

## సామాజిక రుగ్మతలపై పోరాడిన ‘పూలే ’ చిరస్మరణీయులు




**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** నాటి సామాజిక అసమానతలు, రుగ్మతలపై పోరాడిన యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే చిరస్మరణీయులని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ , సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ బిక్షాలు పేర్కొన్నారు. ముదినేపల్లి బస్టాండ్ సమీపంలోని మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా సమాజానికి జ్యోతిరావు పూలే దంపతులు చేసిన సేవలు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ అధ్యక్షులు,సభ్యులు పళ్లెం పుణేశ్వరరావు,జె వెంకటేశ్వరరావు ,రాష్ట్ర ముదిరాజ్ విభాగ అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్,బోయిన రామరాజు,జాస్తి బాబు రాజేంద్రప్రసాద్ ,కో ఆప్షన్ సభ్యులు ఎస్ కె అల్లాబక్షు ,ఎంపీటీసీ జంపాన కోటేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

# ఆక్వా సీడ్ విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగాం





– ఎంపీ బీద మస్తాన్ రావు,ఎమ్మెల్సీ జయ మంగళ

కైకలూరు,మేజర్‌న్యూస్: ఆక్వా రంగంలో ఆధునిక పద్ధతుల ద్వారా తక్కువ పెట్టు బడితో మంచి ఉత్పత్తులతోపాటు అధిక లాభాలు సాధించవచ్చునని,బి ఏం ఆర్ ఫీడ్ అధినేత ఎంపీ బీద మస్తానరావు అన్నారు. మండలం లోని లోకుమూడి లో శుక్రవారం బిఎస్ఆర్ ఆక్వా అధినేత బూరుగు బోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన భవన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మస్తాన్ రావు,ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో కలసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆక్వా సంబంధిత పలు విషయాలపై మస్తాన రావు మాట్లాడారు.
ఆక్వారంగాన్ని ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. ఈనెల 29,30 వ తేదీలలో కైకలూరులోని సివిఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేయబోయే ఆక్వా ఎక్స్‌పో ప్రదర్శనశాల రైతులకు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు.నేడు ఇండియా లో మొట్టమొదటి సారిగా వనామి సీడ్ ను ఉత్పత్తి చేసే తల్లి రొయ్యను బంగ్లాదేశ్‌కి ప్రభుత్వ సహాయంతో ఎగుమతి చేయడం జరిగిందన్నారు. మేడిన్ ఇండియా మేకిన్ ఇండియా అనే ప్రధాని మోడీ,మన సిఎం చంద్ర బాబు నినాదం మేరకు వనామి రొయ్య సీడ్ ను ఎగుమతి చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగంతో పాటు,ఆక్వా రంగాన్ని కూడా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు.వచ్చే ఏడాది జనవరి 1 నుండి ఆక్వా జోన్ లో నాణ్యమైన విద్యుత్‌ను ,సబ్సిడీ తో ప్రభుత్వం అందిస్తుందన్నారు. ట్రంప్ టారిఫ్ వల్ల ఆక్వా రంగం సంక్షోభం లో ఉన్నప్పటికీ ప్రధాని మోడీ చొరవతో ఉపశమనం లభించిందన్నారు.రష్యా,గల్ఫ్ దేశాలు మన దేశ ఆక్వా ఉత్పత్తులను దిగుమతి చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు.ఇది మంచి శుభ పరిణామం అన్నారు.

# అక్కడ ప్రజా దర్బారు - ఇక్కడ అర్జీల స్వీకరణ






తాడేపల్లిగూడెం/పెంటపాడు, మేజర్ న్యూస్‌బీ తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం అల్లంపురం గ్రామంలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు అధికారులు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన ఈ ప్రజా దర్బార్‌లో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని బొలిశెట్టి శ్రీనివాస్ తెలియజేశారు. గత పాలకుల పాలన గురించి ఎద్దేవా చేశారు.ఇది ఇలా ఉంటే తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భవన నిర్మాణ, కార్మిక సంక్షేమ సంఘం చైర్మన్ వలవల బాబ్జి అధ్యక్షతన అర్జీల స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు,ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభం మురళి, టైలర్స్ అసోసియేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, పలువురు పాల్గొని అర్జీలు సేకరించారు. కూటమి ప్రభుత్వంలో ఒకే కార్యక్రమాన్ని వేర్వేరు పేర్లతో వేరువేరుగా చేయడం కూటములోని కలహాలకు ఆద్యం పోస్తున్నట్లుగా పలువురు అభిప్రాయపడుతున్నారు.

# రహదారుల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి : ఎమ్మెల్యే చింతమనేని





దెందులూరు,మేజర్‌న్యూస్: రహదారులపై చేపట్టే మరమ్మత్తులైన, నూతన నిర్మాణాల అంశంలో అయినా పూర్తిస్థాయిలో నాణ్యతను, నిబంధనలను పాటిస్తూపనులుపూర్తి చేయాలని, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నిర్మాణపనుల నాణ్యతను,పురోగతిని పర్యవేక్షించాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. సోమవరప్పాడు గ్రామం నుంచి జంగారెడ్డిగూడెం వైపు వెళ్లే రహదారిలో మరమ్మత్తులు జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని శు క్రవారం ఉదయంరోడ్ల పనులను పరిశీలించారు.
పనులు సంతృప్తికరంగా లేవంటూ, నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించేలా చూడాలని కోరుతూ జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వీడియో కాల్ ద్వారా తెలియచేశారు.ఈ సందర్భంగా గుత్తేదారు ప్రతినిధులకు,కార్మికులకు పలు సూచనలు జారీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపిపాలనలో రోడ్లుమొత్తంఅధ్వానంగా మారాయని, కనీసం ప్రజా సమస్యలు పట్టించుకోకుండా దోచుకోవటం, దాచుకోవటమే లక్ష్యంగా పాలన కొనసాగించారని అన్నారు.త్వరితగతిన మరిన్నిచోట్ల రహదారుల సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శం : ఎమ్మెల్యే రోషన్



చింతలపూడి,మేజర్‌న్యూస్: స్థానిక శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్య,సామాజిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అనిఆయన ఒక గొప్ప సామాజిక సంస్కర్త, సంఘ సేవకుడు, తత్వవేత్త మరియు రచయితనిఆయన చేసిన అపారమైన సేవలకు ప్రజలు ఆయనకు 'మహాత్మా' అనే బిరుదుని ఇచ్చారు అని తెలియజేసారు, అందరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు చింతలపూడి మండల పార్టీ అధ్యక్షులు చింతం విష్ణుమూర్తి తదితరులు పాల్గొనారు.

## గృహ నిర్మాణాలపై ప్రభుత్వ విప్ నాయకర్ సమీక్ష



నరసాపురం, మేజర్ న్యూస్: స్థానికఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రధాన మంత్రి ఆవాస్ ప్లస్ పథకం అమలు పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ స్థలం కలిగి ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి ఉన్న అర్హులైన లబ్ధిదారులను సమగ్రంగా గుర్తించి,వారికి ఆవాస్ ప్లస్ పథకం కింద లబ్ధి చేకూరే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని హౌసింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకం ప్రయోజనాలు తప్పకుండా పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమీక్ష సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ పిచ్చయ్య,ఈ ఈ త్రిమూర్తులు,డిఈ శ్రీనివాసరావు, నరసాపురం, మొగల్తూరు మండలాల ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి విజయ కేతనం స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

– కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొలిశెట్టి,గంట పద్మశ్రీ ప్రసాద్



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ : తాడేపల్లిగూడెంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో విజయ కేతనం పదోతరగతి స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ గంట పద్మశ్రీ ప్రసాద్, స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ హాజరై ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులు 10వ తరగతిలో అత్యధిక శాతం ఉత్తీర్ణులు కావాలని ఉద్దేశంతో నిపుణులతో ఈ మెటీరియల్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి విద్యార్థి దీనిలోని పాఠ్యాంశాలను చదవటం ద్వారా మంచి మార్కులు సాధించ గలుగుతారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎంఈడి, బిఈడి చేసిన ఉపాధ్యాయులు ఉంటారని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తున్నామన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని విద్య హబ్,క్రీడా హబ్ గా మారుస్తామని తెలిపారు. ఈ గ్రౌండ్ నుండి జాతీయ అంతర్జాతీయ స్థాయికి విద్యార్థులు వెళ్లే విధంగా శిక్షణ ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, టైలర్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశం స్వామి,ఎన్‌వి సత్యనారాయణ,పాలూరి వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి, జీవీకే మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, డీఈఓ, ఎంఈవోలు పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యత





– రైతన్నా మీకోసంలో ఎంపీ పుట్టా మహేష్ , ఎమ్మెల్యే బడేటి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. అన్నదాతల్లో అవగాహన కోసం 'రైతన్నా మీకోసం' పేరుతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా చొదిమెళ్ల గ్రామంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి పర్యటించారు. వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును వివరిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాసిన లేఖలను ఎంపీ రైతులకు అందించారు.ఈ సందర్భంగా తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలనే లక్ష్యంతో పోలవరం సహా అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే అన్ని ప్రాజెక్టులకు సకాలంలో నీరు విడుదల చేస్తున్నామని చెప్పారు. చిన్న, పెద్ద నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణ పనులన్నీ వేగంగా చేపట్టడంతోపాటు, డ్రిప్, స్ప్రింక్లర్ సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20 వేలు ఇస్తున్నామని,ఇందులో భాగంగా ఇప్పటికే రెండు విడతల్లో రాష్ట్రంలోని 46,86,838 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.14 వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పొగాకు రైతులు అదనంగా పండించిన వర్జీనియా పొగాకు కొనుగోలుకు తాను కేంద్రాన్ని ఒప్పించడం ద్వారా పొగాకు రైతులకు దాదాపు 120 కోట్లకుపైగా లబ్ది చేకూరిన విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గుర్తు చేశారు. రైతుల ముఖాల్లో అసలైన చిరునవ్వులు చూడడమే కూటమి ప్రభుత్వ అభిమతమని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఆ దిశగా వారిలో నూతనోత్తేజం నింపేందుకు కృషిచేస్తున్నామని ఆయన వెల్లడించారు.

ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం,కార్యదర్శి రెడ్డి నాగరాజు, ఏలూరు అర్బన్ తాహశీల్దార్ గాయత్రి దేవి, ఏలూరు మండలం ఎంఎఓ ఆళ్ల జీవన సంధ్య ,డివిజన్ ఇన్‌ఛార్జ్ ఎడ్లపల్లి శివ,శనివారపు పేట సొసైటీ బ్యాంకు చైర్మన్ కోనేరు వంశీకృష్ణ, బెజవాడ వెంకన్న, చల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రోషన్ కుమార్ కృషితో గ్రేడ్ 1గా జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ జంగారెడ్డి గూడెం మున్సిపాలిటీ గ్రేడ్ 2 నుండి గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా ఉన్నతి పొందింది. దీంతో పట్టణ ప్రజలు హర్షాతిరేకం వ్యక్తం చేశారు. ఇటీవల ఎమ్మెల్యే రోషన్ కుమార్ చొరవతో పట్టణ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ ను కూడా ప్రభుత్వం అప్రూవల్ చేసింది. సెప్టెంబర్ లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే రోషన్ కుమార్,పట్టణ టిడిపి నాయకులతో కలిసి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ, ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్‌ను రాష్ట్ర సచివాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం నిరంతర పర్యవేక్షణ జరపటంతో నేడు గ్రేడ్ వన్‌గా ఉన్నతి సాధించారు.ఈ మేరకు ప్రభుత్వం జీవో 243 విడుదల చేయటంతో పాటు గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది.దీంతో కేంద్రాల నుండి పట్టణ అభివృద్ధికి వచ్చే నిధులు రాకకు జలజీవన్ మిషన్ 2.0 క్రింద నిధుల లభ్యతకు మార్గం సుగమం కానుంది.గత వైసిపి పాలనలో పట్టణాన్ని ఏ విధంగా కూడా అభివృద్ధి చేయక పోయినాప్పటికీ రోషన్ కుమార్ ఎమ్మెల్యేగా ఏడాదిన్నర కాలంలోనే గ్రేడ్ వన్ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ అప్రూవల్ చేయించి పట్టణ ప్రజల హృదయాల్లో ఎమ్మెల్యే రోషన్ కుమార్ సుస్థిర స్థానాన్ని సాధించుకోగలిగారు.

# వ్యాపారాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి వర్మ, విప్ నాయకర్



**మొగల్తూరు, మేజర్ న్యూస్ :** మండలంలోనికాళీపట్నం వెస్ట్ గ్రామంలోని రంగా బొమ్మ సెంటర్ ప్రక్కన బిజెపి నరసాపురం పార్లమెంట్ కన్వీనర్ సుభాష్ కు చెందిన సిరి ఆక్వా ట్రేడర్స్ నూతన వ్యాపారాన్ని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ , రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారం మంచి లాభాలు అందుకోవాలని,చుట్టుపక్కల గ్రామాలకు అవసరమైన ఆక్వా ఫీడ్‌ను సులభంగా అందుబాటులోకి తీసుకువచ్చినందుకు అభినందనలు తెలిపారు. కొత్తగా ప్రారంభించిన ఈ వ్యాపారం మరింత అభివృద్ధి చెంది, స్థానిక ఆక్వా సాగుదారులకు ఉపయోగకరంగా నిలవాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే వండారు మాధవ నాయుడు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే భవిష్యత్‌కు పునాది : ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** విద్యతోనే భవిష్యత్ బలంగా తయారవుతుంది అంకితభావంతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని శాసనసభ్యులు చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు.

10వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన విజయకేతనం స్టడీ మెటీరియల్ పుస్తకాన్ని బర్రింకలపాడు ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ కు బలమైన పునాది చదువు ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. విజయం కోసం క్రమశిక్షణ, పట్టుదలతో పాటు లక్ష్యసాధనకు నిబద్ధత ఎంతో అవసరమని విద్యార్థులకు సూచించారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం అందిస్తున్న విజయకేతనం స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు.

ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో విజయకేతనం స్టడీ మెటీరియల్ ద్వారా కష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు.

ఇటీవల నూతన డీఎస్సీలో ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు.

తొలుత గురుకులంకు విచ్చేసిన శాసనసభ్యులు బాలరాజుకు స్కౌట్ యూనిఫామ్ బ్యాండ్ తొ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో ఎంఈవో లు శ్రీనివాస్,బుచ్చిదొర, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ సత్యమూర్తి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ శర్మ, ఫిజికల్ డైరెక్టర్ రమేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, నాయకులు గుడెల్లి లక్ష్మణ్, సిరిబత్తుల మధు తదితరులు పాల్గొన్నారు.

# మాది చేతల ప్రభుత్వం : ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే బొలిశెట్టి





**పెంటపాడు,మేజర్ న్యూస్ :** నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తూ చేసిన వాగ్దానాలను అమలుపరిచే చేతలు ప్రభుత్వమే కూటమి ప్రభుత్వమని రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడు మండలం అలంపురంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్లో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం కొట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో అధ్వానంగా ఉన్న రహదారులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరమ్మత్తులు చేపట్టి కొన్నిచోట్ల కొత్తగా రహదారులు కూడా నిర్మించామన్నారు.

నియోజకవర్గంలో పడమరవిప్పరు ,రాచర్ల కొండేపాడు, జగన్నాథపురం రోడ్లను నూతనంగా నిర్మించారని తెలిపారు.

నేను అధికారంలో ఉన్నంతవరకు అందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఐదు గృహాలకు విద్యుత్తు సరఫరా లేదని వచ్చిన ఫిర్యాదు పై ఎమ్మెల్యే స్పందిస్తూ వారం రోజుల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని అవసరమైతే దానికి అయ్యే ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు.

గ్రామంలోని ప్రస్తుతం ఉన్న నీటి సరఫరా పైప్ లైన్లు స్థానంలో కొత్త పైపులైన్లు ఏర్పాటు చేసేందుకు జల్ జీవన్ పథకం కింద 13.70 లక్షలు రూపాయలతో నిధులు సమకూరుస్తామన్నారు.

పెన్షన్ రానివారు రాలేదని ప్రచారం చేస్తుంటే వచ్చినవాళ్లు ప్రభుత్వానికి మద్దతుగా మాట్లాడకుండా మౌనంగా ఉండడం విచారకరమన్నారు అలంపురం గ్రామంలో పెన్షన్ల నిమిత్తం ప్రతి నెల 35 లక్షల రూపాయలు పంపిణీ చేస్తున్నట్టుగా తెలిపారు గ్రామంలో తల్లికి వందనం పథకంలో 548 మంది విద్యార్థులకు 71 లక్ష 24 వేల రూపాయలు వారి ఖాతాలోకి జమ చేస్తామన్నారు.

గ్రామం లోఆటో డ్రైవర్ల పథకంలో 20 మందికి మూడు లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో మొదటి విడత లో 24 లక్షల 84 వేల రూపాయలు రెండో విడత 24 లక్షల 54వేల రూపాయలు 748 మంది రైతుల ఖాతాలో జమ చేశామన్నారు ఈ కార్యక్రమంలో ద్వామ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున్,ఎమ్మార్వో రాజరాజేశ్వరి, సొసైటీ చైర్ పర్సన్ పాడిచర్ల ప్రసాదు, ఎంపీటీసీ లు పుష్ప, శ్రీదేవి, రాష్ట్ర ట్రైలర్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశం స్వామి, రాంప్రసాద్ చౌదరి, ధర్మేంద్ర, సుబ్బరాజు,రామ్ లక్ష్మణ్, మైలవరం రాజేంద్రప్రసాద్, పైబోయిన వెంకటరామయ్య,పుల్ల బాబి,రూరల్ సీఐ రవికుమార్ పెంటపాడు ఎస్సై స్వామి, సిపిడివో సరస్వతి, సూపర్వైజర్స్ దుర్గా భవాని,అమెరికా రాజు, గ్రామ కార్యదర్శి బాలకృష్ణ అంగన్వాడి సిబ్బంది గ్రామ ప్రజలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం దృష్టికి మత్స్యకారుల సమస్యలు : కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజు



**విశాఖపట్నం/నర్సాపురం,మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా పెదగంట్యాడ మండలం దిబ్బపాలెం గ్రామంలో మత్స్యకారుల సమస్యలను మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు తెలుసుకున్నారు. గంగవరం పోర్ట్ నిర్వశితు ప్రాంతాలుఏరాడ మత్స్యకారులు జెట్టి నిర్మించవలిసిన పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ సూచనల మేరకు అక్కడ ఉన్న సమస్యలు అన్ని పరిష్కరించి కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి మత్స్యకారుడు స్థిరపడే విదంగ న్యాయం చేస్తాం అని హామీ ఇచ్చారు. 550మంది మత్స్యకార ప్రజలకు స్థలాన్ని దిబ్బపాలెంలో ఇవ్వాలని కోరారు. ఫిష్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజషన్ స్కీం ద్వారా సంప్రదాయ మత్స్యకారుడికి న్యాయం జరగాలి అని కోరారు. దిబ్బపాలెం గ్రామానికి గంగవరం పోర్టులో జనాలు పెరిగే కొద్దీ బెర్తులు జీవన ఉపాధి కల్పించాలి అని స్థానికులు కోరారు. దిబ్బపాలెం ఏరాడనుండి 17కే మీ దూరం ప్రయాణించి మత్స్యకారులు వేట చేయలేరని చెప్పారు. ఐక్య వేదిక 100 జాబ్స్ అగ్రిమెంట్‌కు 75 జాబ్స్ మాత్రమే ఇచ్చారని,మిగతా 25మందికి న్యాయం జరగాలని కోరారు. తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను తీర్చే విధంగ స్థానిక ఎమ్మెల్యే,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంగ కృష్ణ, స్టేట్ ఫెడరేషన్ చైర్మన్ కదిరి పోలరాజు, విశాఖ జిల్లా అధ్యక్షులు మత్స్యకార సంక్షేమ సమితి కదిరి సత్యనందం,కవూరి హరికృష్ణ,కదిరి పోలరాజు, టీడీపీ క్లస్టర్ మైలపల్లి నరసింగరావు,రాష్ట్ర మత్స్యకార సాధికార కమిటీ సభ్యుడు కొవ్వూరు ధనరాజు, మైలపల్లి నరిసింగురావు,కదిరి సత్యరావు తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా డ్రైన్ మరమ్మత్తు పనులు



**కలిదిండి /కైకలూరు, మేజర్ న్యూస్,** కలిదిండి మండలంలోని అన్ని మురుగు కాలువలను కూటమి ప్రభుత్వం లో కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కిక్కిసు తొలగింపు డ్రైన్లు మరమతు పనులను వేగంగా జరుగుచున్నాయని మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో ఎడవల్లి డ్రైన్ మరమతు పనులను నీటి సంఘాల అధ్యక్షులు కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడవల్లి డ్రైవ్ పూడిక తీత పనుల వలన మట్టగుంట భాస్కరరావుపేట సంతోషపురం కొండంగి గ్రామాల పరిధిలో4.8 కిలోమీటర్ల పొడవున సుమారు వెయ్యి ఎకరాల భూమిలో 500 మంది ఆక్వా రైతులకు ఈ పూడితీత పనుల వల్ల ఉపయోగం కలుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ గతంలో ఎన్నడూ లేనివిధంగా అన్ని డ్రైవ్ లను మరమ్మతులు చేసి ఆక్వా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం, నీటి సంఘాల అధ్యక్షులు మంతెన సుబ్బరాజు, ఇమ్మానేని చంద్రశేఖర్, పెనుమచ్చ సూర్య నారాయణ,అల్లూరిసతీష్ రాజు,అక్కల వెంకటాచలం, తిరుమాని పాండురంగారావు, పోకల దుర్గాప్రసాద్ దున్న వెంకటేశ్వరరావు, కొకా ఉమామహేశ్వరరావు, తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం




**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రం ఆగిరిపల్లి శు క్రవారంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు 1,2 శిలారపు హేబేలు, కొవ్వలి ఆనంద్ కుమార్, ప్రధానోపా ధ్యాయులు,ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 పై ర్యాలీ నిర్వహించారు.

2005 సమాచార హక్కు చట్టం గురించి వివరిస్తూ విద్యారంగ విషయంలో స్థానిక వ్యక్తులు ఎవరైనా సమాచారాన్ని పొందవచ్చుని,అలాగే అన్ని డిపార్ట్మెంట్ లలో ఈ అవకాశం ఉందని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# 'దేశం' కార్యాలయంలో వినతి పత్రాలు స్వీకరించిన రామరాజు



**నరసాపురం, మేజర్ న్యూస్:** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారంతెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. నియోజకవర్గ నుండి వచ్చిన పలువురు దగ్గర వినతి పత్రాలను స్వీకరించారు. ప్రతి సమస్యకు తగిన పరిష్కారం కోసం వాటికి సంబంధించిన అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా రామరాజు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీ మన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు,రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచన శ్రీ పద్మ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, పగో.జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా శిరిగినీడి రాజ్యలక్ష్మి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కర్ నాయుడు, తిరుమాని శశిదేవి, పట్నాల జగన్మోహన్, షేక్ యూనిస్ బేగం, చెల్లబోయిన వాసు, బొమ్మి రాజేశ్వరి, బొర్రా చిన్నాయమ్మ, దొంగ పద్మారావు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ,శృంగారకవి శ్రీనివాస్, జెట్ల నాగేశ్వరరావు,తాడివాడ రమేష్, నాత్ర నరేష్, భోగిరెడ్డి ముత్యం, కుంచె ఈశ్వరరావు, నాగిడి రాంబాబు, మావూరి ఆనంద్ కుమార్, ముస్కుడి రవి, ఎండీ.మౌలాలి ఖాన్, జక్కం కాశీ, సోమరాజు శ్రీను, గుత్తుల రాధాకృష్ణ, దొంగ మురళీ, యలమంచిలి విజయ్, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి యువతరానికి బిఆర్ అంబేద్కర్ ఆదర్శం



**ముదినేపల్లి , మేజర్ న్యూస్ :** నేటి యువతరం డా. బిఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అంబేద్కర్ ఇండియా మిషన్ జోనల్ ఇంచార్జి మధిర శేషయ్య పేర్కొన్నారు. మాల మహానాడు అనుబంధ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డా. సేవా నాగ జగన్ బాబురావు ఆధ్వర్యంలో మాలల వనసమారాధన ఆత్మీయ కార్యక్రమం ముదినేపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలు సామాజిక ,ఆర్థిక , రాజకీయ పరిస్థితులు మెరుగు పడేందుకు అందరూ పరస్పర సహకారం అందించుకోవాలన్నారు. సంఘటిత శక్తిగా ఎదిగి హక్కులను సాధించుకోవాలన్నారు. అంబేద్కరిస్ట్ లంకపల్లి మాలతి ,మేడపాటి శిరీషలు జ్యోతి ప్రజ్వలన చేసి డా. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గూడపాటి వరప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ వి. విజయకుమార్ ,కలంకూరి కమలకుమారి,భూపతి సునీత పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## నిమ్న జాతుల అభివృద్ధికి పాటుపడిన మహెూన్నత వ్యక్తి పూలే



**నర్సాపురం,మేజర్ న్యూస్:** మహాత్మా జ్యోతి రావ్ పూలే 135 వ వర్ధంతిని శుక్రవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాస్ నివాసంలో నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ పూలే గొప్ప సామాజిక సంఘ సంస్కర్త,నిమ్న జాతుల అభివృద్ధికి పాటుపడిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. తన జీవిత భాగస్వామి అయిన సావిత్రి బాయి పూలే ను విద్యావంతురాలుగా, భారతదేశంలో మొట్ట మొదటి ఉపాధ్యాయిని అవ్వటానికి జ్యోతి రావ్ పూలే సహకారం ఉందని తెలియజేసారు. వితంతువు పునర్వివాహం కోసం కృషి చేసిన మహెూన్నత వ్యకి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘము నాయకులు సందక రామకృష్ణ,మోకా శంకర్,వాక వరలక్ష్మి,దొంగ మురళి, కట్టుంగ నరేష్,కోలా కనకరాజు,అద్దంకి భాస్కర్,కొమ్ము వెంకట్రావు,యేసు గొర్ల దుర్గా ప్రసాద్,మానేం గోవిందరాజు,కామడి గంగాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## కలప దొంగలపై కేసు : కమిషనర్ అంజయ్య



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** ఇటీవల వచ్చిన తుఫానులో స్థానిక 12వ వార్డులో పడిపోయిన చెట్లను మున్సిపల్ అధికారులు తొలగించారు. ఈ కలప అక్కడ లేకపోవడంతో గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు సఖినేటిపల్లి సురేష్,వన్ ఎం రెడ్డి శ్రీనివాస్ సమాధానం చెప్పాలని అధికారులను నిలదీశారు. ఇదే విషయమై చాలాసేపు వాగ్వివాదం జరిగింది. 24 గంటల్లో సమాధానం చెప్తానని కమిషనర్ అన్నారు. దీంతో శుక్రవారంకి వాయిదా వేశారు. చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అధ్యక్షతన సమావేశం ప్రారంభం కాగానే వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని, సఖినేటిపల్లి సురేష్,వన్ ఎం రెడ్డి శ్రీనివాస్ వివరణ కోరారు. కడప ఎవరో దొంగిలించారని, పోలీసుల కు ఫిర్యాదు చేసినట్లు కమిషనర్ తెలిపారు. దీంతో కౌన్సిలర్లు ఎవరు పేరు లేకుండా కేసు ఎలా పెట్టారని, మున్సిపల్ ఇబ్బంది, జెసిబి యజమాని ఉన్నారని సభకు వివరించారు. ఇదే విషయమై అధికారులకు కౌన్సిలర్లకు మధ్య కొద్దిసేపు వాగ్దేవి వాదం జరిగింది. అనంతరం చెత్త తొలగింపు పై అధికారుల తీరును ప్రజా ప్రతినిధులు ఖండించారు. పాలూరి బాబ్జి, వైకేఎస్, కోటిపల్లి సురేష్ తదితరులు మాట్లాడారు.

## ఆర్ఎ ఎస్ సిస్టం ద్వారా అధిక పోషణ కలిగిన ఆక్వా ఉత్పత్తులు సాగు



**– రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ రమా శంకర్ నాయక్**

**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** పెనుమంట్ర మండలం పోలమూరులో ఆదర్శ రైతు గంటా సాయి వినూత్న పద్ధతుల్లో ఆక్వా సాగు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. పెనుమంట్రకు చెందిన గంటా రామ దుర్గారావు తనయుడు వెంకట సాయిరామ్ సింగపూర్ లోని బయో టెక్నాలజీ అనుసంధానం చేస్తూ ఆక్వా సాగును ఆరంభించారు. దేశంలోనే తొలిసారిగా పశ్చిమగోదావరి జిల్లాలో పెనుమంట్ర మండలం పొలమూరులో బయోటెక్నాలజీ ఆర్ ఎ సిస్టం ద్వారా వినూత్న సాగు చేస్తూ ఆక్వా రంగంలోని అగ్రగామిగా నిలుస్తున్నాడు. ఆర్ఎఎస్ (రీసర్క్యులేట్ ఆక్వా కల్చర్ సిస్టం) ఆక్వా సాగు క్షేత్రాన్ని రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ రమా శంకర్ నాయక్ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. క్షేత్రస్థాయిలో రొయ్యల సాగు తో పాటు కొరమేను సాగు ఆశాజనకంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రొయ్యల చేపల సాగులో వర బయో ఆర్ ఏ ఎస్ వైరస్ సోకే ప్రమాదం లేదని కమిషనర్ రమా శంకర్ నాయక్ తెలిపారు. అధిక పోషకాలు కలిగిన తాగు అరువైనదని మత్స్య సాగుకు అనువైనదని చెప్పారు. ఫీడ్ ఖర్చు తగ్గి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చునని అన్నారు. ఆయన వెంట అసిస్టెంట్ మత్స శాఖ డైరెక్టర్ లక్ష్మణరావు, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నరేష్, మత్స్య శాఖ ఏడిఏ ఆర్విఎస్ ప్రసాద్, ఎఫ్ డి ఓ శ్రీనివాస్ ఆదర్శ రైతు గంటా వెంకట సాయి రామ్, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల క్రీడాకారుల ప్రతిభ




**ఏలూరు, మేజర్ న్యూస్:** స్థానిక సెయింట్ థెరెసా మహిళా స్వయంప్రతిపత్తి కళాశాలకు చెందిన వాలీబాల్ జట్టు ఎస్ ఎస్ ఆర్ జి సి పి ఈ, గోపన్నపాలెంలో నిర్వహించిన ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ కం సెలక్షన్ ట్రైల్స్‌లో మొదటి స్థానం సాధించి విజయాన్ని చేజిక్కించుకుంది. శక్తివంతమైన ఇతర జట్లతో పోటీ పడుతూ వాలీబాల్ జట్టు అసాధారణ ప్రతిభ సమన్వయం పట్టుదలతో విజేతలుగా నిలిచారు. ఈ వాలీబాల్ బృందల్లోని ముగ్గురు ప్రతిభావంతులైన క్రీడాకారిణులు పి నాగ వినయశ్రీ, పి కావ్య, ఎం శిరీషలు చెన్నైలోని ఎస్ ఆర్ ఎమ్ విశ్వవిద్యాలయంలో జరగబోయే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ మీట్లో నన్నయ విశ్వవిద్యాలయం కు ప్రాతినిథ్యం వహిస్తారు. వీరితో పాటు సిహెచ్ పల్లవి ప్రత్యామ్నాయ క్రీడాకారిణిగా ఎంపికైంది. ఈ విజయానికి ఫిజికల్ ఎడ్యుకేషన్ విభా గాధిపతి డాక్టర్ పిఎం సెలీన్ రోజ్‌ని, వ్యాయామ అధ్యాపకురాలు శ్యామలని,వాలీబాల్ క్రీడా కారుణుల బృందాన్ని,కళాశాల ప్రధానా చార్యులు డాక్టర్ సిస్టర్ పి మెర్సీ, ప్రధానా చార్యులు డాక్టర్ సిస్టర్ పి సునీలరాణి,పరీక్షల అధికారిణి డాక్టర్ సిస్టర్ సుశీల, ఇతర అధ్యాపకులు అభినందించారు.

## జ్యోతిరావు పూలే వర్ధంతి నివాళి



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాలకొల్లులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలను స్మరించుకుంటూ విశిష్టతను కొనియాడారు ఈ సందర్భంగా నరసాపురం డివిజన్ అద్యక్షులుగా బూర బత్తుల రాంబాబుని పట్టణ మహిళ ప్రధాన కార్యదర్శిగా ఇస్సాకు నాగలక్ష్మిని పట్టణ సహాయ కార్యదర్శిగా బుడి శ్రీనివాసరావు లను నియమిస్తూ నియామక పత్రాలు అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోరుకొండ సుబ్బారావు, శిడగం రవి శేఖర్,అంగర దేవకుమార్,పాలవలస నాగ విజయలక్ష్మి,వింజరపు శంకరం,నీలంశెట్టి సత్యప్రసాద్, కందికట్ల వీర బ్రహ్మం. పాలవలస స్వామి,వివిధ కుల సంఘాల నాయకులు,విరివిగా పాల్గొని నివాళు లర్పించారు.

# గ్యారంటీ ఎఫ్ఎల్ఎన్ పరిశీలన



**పాలకొల్లు ,మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు డైట్ విద్యార్థి టీ కైవల్య విద్యార్థుల సామర్థ్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి పాఠశాలకు వచ్చారు. ఆన్లైన్ ద్వారా ఒక్కొక్క విద్యార్థి సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ గ్యారంటీ ఎఫ్ఎల్ఎన్'అంటే ప్రాథమిక అక్షరాస్యత , సంఖ్యాశాస్త్రం ( లెటర్ ఏసి ,న్యుమరేసి– ఎఫ్ ఎల్ ఎన్ అనేది విద్యార్థులు 5వ తరగతి చివరి నాటికి అర్థవంతంగా చదవడం,రాయడం ప్రాథమిక గణితంలో నైపుణ్యం సాధించడాన్ని నిర్ధారించే ఒక కార్యక్రమం. 'గ్యారంటీ' అనే పదం ఈ లక్ష్యాన్ని సాధించేందుకు గల నిబద్ధతను సూచిస్తుంది, దీనిని పర్యవేక్షించడం , మెరుగుపరచడంపై దృష్టి పెడుతుంది. ఇది పిల్లలందరూ ప్రాథమిక విద్యలో బలమైన పునాది వేసుకునేలా చూడటం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశవ్యాప్తంగా పిల్లలందరూ 3వ తరగతికి చేరే లోపు, ప్రాథమిక చదవడం గణితంలో నైపుణ్యం పొందాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఇది ఫౌండేషనల్ లెర్నింగ్ గ్యారెంటీ ప్రోగ్రామ్, దీనిని పిల్లలందరినీ దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి, లీల కుమారి ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పేపర్ మిల్ వ్యర్థ జలాల శాంపిల్స్ సేకరణ

**– ఆంధ్ర పొల్యూషన్ బోర్డు సభ్యులుపరిశీలన**

**– ప్రజలకు హానికరమైతే క్షమించం**

**: గిరిజన ఆదివాసి సంఘాలు**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలో ఉన్న శ్రీ లక్ష్మీ పేపర్ మిల్లు నుండి విడుదలయ్యే రసాయనిక కెమికల్ వ్యర్థాలు జీలుగుమిల్లి పంట కాలవలో కలపడం ద్వారా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆదివాసి గిరిజన సంఘాలు పేర్కొంటున్నాయి. శు క్రవారం ఆదివాసి సంఘాలు ప్రకటనలో పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు ఫిర్యాదు చేయగా జీలుగుమిల్లి పంట కాలవ ను పరిశీలించి శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రజలు ప్రాణాలతో గానీ మూగజీవాల ప్రాణాలతో చలగాటమాడితే సహించేది లేదు అని హెచ్చరించారు. అలాగే పంటలకు ఎటువంటి నష్టం జరిగిన తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది అని మన్యం ఆదివాసి అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పద్ధం వెంకటకృష్ణ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మహాసేన రాష్ట్ర అధ్యక్షుడు తెల్లం హేమంత్ రాజ్, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తెల్లం దుర్గారావు, చిట్టి బొమ్మ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## పోక్స్, సైబర్ క్రైమ్,శక్తి యాప్‌పై అవగాహన

**: ఎస్సై క్రాంతి కుమార్**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** ఫోక్సోసైబర్‌క్రైమ్, శక్తియాప్, డ్రగ్స్‌పై ప్రతి విద్యార్థి అవగాహన పెంపొందించుకోవాలని జీలుగుమిల్లి ఎస్ఐ వి క్రాంతి కుమార్ సూచించారు శుక్రవారం జీలుగుమిల్లిలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు చట్టాలపై అవగా హన కల్పించారు. తెలిసి తెలియక నేటి విద్యార్థులు సైబర్ క్రైమ్ బారిన పడుతున్నారని చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడంవలన వాటి బారిన పడకుండా ఉంటామని అన్నారు.

## పైప్ లైన్ సమస్యలపై అవగాహన సదస్సు





**పోడూరు,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కవిటం గ్రామంలో పైప్‌లైన్ సమస్యలపై ఒఎన్ జిసి కవిటం గ్రామ ప్రజలకు గురువారం అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ ఈసందర్భంగా పాల్గొని మాట్లాడుతూ పైప్ లైన్ ల లికేజీ ల వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, ఒ ఎన్ జి సి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులూ... మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే !




**– గడిచిపోయిన రోజు తిరిగి రాదు – ఎప్పటి పాఠాలు అప్పుడే చదువుకోవాలి**

**తణుకు,మేజర్‌న్యూస్** : ఒక అమ్మలా లాలించి, గద్దించి విద్యార్థులకు చదువు ఎంతో ఉపయోగమో, భవిష్యత్తు ఎలా ఉంటుందో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శుక్రవారం తణుకు జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ సెల్ ఫోన్ చూస్తున్నారా, సెల్ ఫోన్ లో ఏం చూస్తున్నారు అని ప్రశ్నించారు. మీలో చాగంటి కోటేశ్వరరావు రచించిన "విలువల విద్య" పాఠాలను ఎంతమంది చూశారు అని కూడా ప్రశ్నించారు.సెల్ ఫోన్ కొద్ది సమయం చూడటంలో ఏ విధమైన తప్పు లేదని విజ్ఞానాన్ని పెంచుకునే విషయాలను తెలుసుకోవడానికి మాత్రమే సెల్ ఫోన్ వినియోగించాలన్నారు. తప్పుగా ఉండే వాటికి ఎట్టి పరిస్థితుల్లో ఆకర్షితులు కాకూడదనిఅవి మీ జీవితాన్ని అగాథం లోనికి నెట్టేస్తాయ న్నారు. చదువుకునే వయసులో ఆలోచన ధోరణి మారితే జీవితంలో చాలా ఇబ్బందులను ఎదుర్కొంటారని, చదువు పైనే శ్రద్ధ ఉంచి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు.మీకు కావాల్సినవన్నీ మీ తల్లిదండ్రులు సమకూరుస్తారని, మంచి చెడు తల్లిదండ్రులకు తెలిసినంతగా మీకు తెలియదని, దేనికి ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు చెప్పిన మార్గంలో నడవాలని సూచించారు.అప్పుడే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని హితవు పలికారు. పదవ తరగతి తర్వాత ఏ ఏ కోర్సులు చేయవచ్చునో ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయాలన్నారు.ఇటీవల నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాధికను జిల్లా కలెక్టర్ అభినందించారు. డిసెంబర్ 5న మెగా పేరెంట్స్ టీచర్స్ డే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో నిర్వహించడం జరుగుతుందని,విద్యార్థుల తల్లిదండ్రులు తప్పక ఈ కార్యక్రమానికి హాజరై మీ పిల్లల అభివృద్ధిని తెలుసుకోవడంతో పాటు, లోటుపాట్లను సరి చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.విద్యార్థులు మెగా పేరెంట్స్ టీచర్స్ డే కి తప్పకుండా మీ తల్లిదండ్రులు తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల అసెస్మెంట్ బుక్ లను పరిశీలించారు.ఈ సందర్భంలో తాడేపల్లిగూడెం ఆర్డీవోఖతీబ్‌కౌసర్ భానో,డీఈవో ఇ.నారాయణ,ఎంఈఓ బి.ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయురాలు కె.పద్మావతి, తహసిల్దార్ డివిఎస్ అశోక్ వర్మ, తదితరులు ఉన్నారు.

# మన హక్కులు మనమే కాపాడుకోవాలి




**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** మండల మహిళా సమైక్య అధ్యక్ష కార్యదర్శులుగా బుద్ధుల ముత్యాలమ్మ చోడెం రమణ ఎన్నికైనట్లు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చో డెం దుర్గ తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు మహిళలపై దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయని,ఎన్ని చట్టాలు తెచ్చిన దాడులు ఆగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం లేదని ఆరోపించారు.అత్యాచారలు జరుగుతున్నాయని అభివృద్ధిలో భారతదే శం అగ్రస్థానంలో ఉందని చెప్పుకుంటున్న పార్టీలు మహిళల రక్షణలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. మన హక్కులను మనమే కాపాడుకోవాలని భారత స్వతంత్ర ఉద్యమంలో స్త్రీల పాత్ర కూడా ప్రాముఖ్యమైనదేనని తెలియజేశారు. ఈ కమిటీ ఎన్నుకున్న వారిలో కమిటీ సభ్యులుగా కురుసం రామలక్ష్మి సర్యం దుర్గమ్మ పూనం అన్నమ్మ మావిళ్ళ నరసమ్మ ఎడెల్లి దుర్గ తెల్లం గంగ తెల్లం సాయి కురసం వెంకమ్మ కేతాని ఝాన్సీ తోట శారద కురసం వెంకమ్మ కే శ్రీదేవి కొవ్వాసి పుష్ప ఉన్నారు.

## 1న తెలుగు సంఘం అధ్యక్షుడు కంబాల సంతాప సభ



**పాలకోడేరు,మేజర్ న్యూస్:** పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామానికి చెందిన కంబాల ఆది కాశి విశ్వేశ్వరరావు (63) ఈ నెల 21 వ తేదీన ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. ఈయన గత 30 సంవత్సరాలుగా దాదర్ నగర్ హవేలీ సిల్వాసా డామన్ – దయ్యూ ప్రాంతాల్లో తెలుగు అసోసియేషన్లను స్థాపించి తెలుగు భాషాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారు. మూడు దశాబ్దాలకు పైగా తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడుగా పనిచేసి,తెలుగు సమాజ సేవలో అనేక కుటుంబాలను వకే వేదిక పైకి తీసుకు వచ్చి, భాషాభివృద్ధికి నిర్విరామ కృషి చేశారు. ఈయన మృతి పట్ల తెలుగు భాషాభిమానులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఈయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు..డిసెంబర్ 1వ తేదీన భీమవరం లోని స్వగృహంలో సంతాప సభ నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

# 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి



**భీమడోలు,మేజర్ న్యూస్** : ప్రస్తుత విద్యా సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు అందరూ 100 శాతం ఉత్తీర్ణులయ్యే విధంగా సిద్ధం చేయాలని, ఉపాధ్యాయులను గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ అసిస్టెంట్ కమిషనర్(ఎ.సి) ఆర్.ఆషా కోరారు. ఎ.సి. తన పర్యటనలో భాగంగా పూళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించారు.పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భువనేశ్వర రావు, మండల విద్యాధికారి శ్రీనివాసరావు చేసిన ఏర్పాటులను నిర్ణీత ఎనిమిది అంశాల వారీగా పరిశీలించారు. ఇదే సందర్భంగా పూళ్ళతో పాటు జిల్లాలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పదవ తరగతి విద్యార్థులకు ఉదయం,సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించకుండా కేవలం ఒక పూట మాత్రమే నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. ఇకపై 10వ తరగతి విద్యార్థులకు రెండు పూటలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. పూళ్ళ హైస్కూల్లో గత విద్యా సంవత్సరం కేవలం 66% మాత్రమే ఉత్తీర్ణత శాతం ఉన్నట్టు మండల విద్యాధికారి తెలిపారు. అయినప్పటికీ పాఠశాలకు చెందిన విద్యార్థి ఒకరు 585 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల పరంగా ప్రథమ స్థానం దక్కించుకున్నట్టు తెలియజేశారు.మండల విద్య అధికారి మాట్లాడుతూ, భీమడోలు మండలంలోని ఆరు ప్రభుత్వ, సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన బాలికల గురుకులం, నాలుగు ప్రైవేట్ విద్యా సంస్థలకు చెందిన 912 మంది పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. అత్యధికంగా భీమడోలు హై స్కూల్ నుంచి 182 మంది హాజరుకానున్నారని తెలిపారు.భీమడోలు హైస్కూల్లో భీమడోలు హైస్కూల్ -2 పరీక్షా కేంద్రంగా గా ఏర్పాటుకు ప్రతిపాదించామని తెలిపారు.ఈ నేపథ్యంలో భీమడోలు హైస్కూల్లో రెండు,పూళ్ళ, గుండుగొలను, ఆగడాలలంక హైస్కూళ్లతో పాటు భీమడోలు లోని చైతన్య ప్రైవేటు పాఠశాలలో పరీక్ష కేంద్రాలుగా పరీక్షలను నిర్వహించనున్నట్టు తెలియజేశారు.

## ఏడాదిలో మొబైల్ సిగ్నల్ సమస్యలకు పరిష్కారం

**: ఎంపీ పుట్టా మహేష్**



**ఏలూరు,మేజర్‌న్యూస్** : 2027 చివరి నాటికి ఏలూరు పార్లమెంట్ పరిధిలో సిగ్నల్ నెట్ వర్క్ సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని లక్ష్యంగా నిర్ణయించామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. 4జి నెట్ వర్క్, టవర్ల సమస్యలపై ఈరోజు ఏలూరు బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ 75 కొత్త టవర్ల ఏర్పాటుకు అనుమతులు వచ్చాయని,ఏడాదిలోగా సిగ్నల్ సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తూ త్వరగా టవర్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. దేశంలో ఎక్కడా నెట్ వర్క్ సమస్యలు లేకుండా టవర్లు ఏర్పాటు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఖచ్చితమైన లక్ష్యంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో బీఎస్ఎన్ఎల్ జీఎం ఎల్ శ్రీనివాస్, సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**– రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు**



**బుట్టాయిగూడెం మేజర్ న్యూస్:** వ్యక్తిగత సమస్యలతో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్,పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని బుసరాజుపల్లి టీడీపీ నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. అంతర్వేది గురించి గ్రామంలో ఉన్న చెరువు పనులు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.సిసి రోడ్డులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, గ్రావెల్ రోడ్డు, నిమ్మలగూడెం పంచాయితీ రామన్నగూడెంలో మంచినీరు సరిపోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కొత్త వాటర్ ట్యాంక్ నిర్మించాలని ప్రజలు వినతులు అందించారు. ఈ సమస్యలను ఉన్నత అధికారులతో మాట్లాడి త్వరలో పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు,రాష్ట్ర డైరెక్టర్లు మడకం కన్నపరాజు,గద్దె అబ్బులు, కలగర రాము,పొట్ట రామారావు,జారం చాందిని, నునకాని రాంబాబు,పి డబ్ల్యూ సత్యనారాయణ, పూనెం మల్లేశ్వరరావు,బడిశా ముత్యాలరావు తదితరులు ఉన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి సోషల్ సర్వీస్ సెంటర్ ఆపన్న హస్తం




**పెదపాడు,మేజర్ న్యూస్** : ఏలూరు మేత్రాస నంలోని భోగాపురం అనే గ్రామంలో ఇటీవల రాత్రి 11 గంటలు సమయంలో అబ్బిదాసు కాటయ్య, కుమారీ అనే వారి గృహం పూర్తిగా అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. వారికి ఏలూరు సోషల్ సర్వీస్ సెంటర్ ఆపన్న హస్తం అందించింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఇల్లు దగ్ధం అవడంతో భార్య భర్తలు ఇద్దరూ ప్రాణభీతితో కేకలు వేస్తూ ప్రాణాలు అరచేత పట్టుకొని హుటాహుటిన బయటకు పరిగెత్తి గ్రామస్తులను ఆశ్రయించారు. వారికి ఏలూరు మేత్రాసన పీఠాధిపతులు మోస్ట్ రెవ. డాక్టర్ జయరావు పొలిమేర ఆశీర్వాదంతో ఏలూరు సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్, జ్యూడిషల్ వికార్ ఛాన్సర్ అయినటువంటి రెవ. ఫాదర్ తాతపూడి ఇమ్మానియేల్ ఆదేశంతో సోషల్ సర్వీస్ సెంటర్(ఎస్ ఎస్ సి) సిబ్బంది ఆ ప్రాంతానికి హుటాహుటిన ఆ కుటుంబానికి తక్షణమే నిత్యవసర సరుకులు, దుస్తులు, దుప్పట్లు, వంట సామాగ్రి, సరుకులు అందించి చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ జోజప్ప, సోషల్ సర్వీస్ సెంటర్ సిబ్బంది ములగాల సతీష్, ఎస్ కాసు నిత్యవసర వస్తువులు అందజేశారు.